ప్రపంచ హెచ్ఐవీ అవగాహన కార్యక్రమం

కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రముఖులు

గచ్చిబౌలి, డిసెంబర్ 1 (ప్రభ న్యూస్) : ప్రపంచ ఎయిడ్స్ దినను పురస్కరించుకుని బుధవారం ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బ్రాంచ్ తాడిబోయిన రామస్వామి యాదవ్ అధ్వర్యంలో టీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని శేరిలింగంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కార్యక్రమానికి ముఖ్యతిథులుగా సిటీజన్ దవాఖానా డాక్టర్ నజియా తలసమ్, విశ్రాంత డిప్యూటీ పారా మెడికల్ అధికారి గురుప్రకాష్ గడిగె హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.... హెచ్ఐవీ, ఎయిడ్స్ వ్యాధి ప్రపంచాన్ని వణికిస్తున్న వ్యాధుల్లో ఇది ఒకటని, ఈవ్యాధి భారిన పడి ప్రపంచ వ్యాప్తంగా ఏడాదికి వేలాది మంది చనిపోతున్నారన్నారు. దీనితో ప్రాణ నష్టమే కాకుండా, ఆర్థిక నష్టం కూడా జరుగుతుందన్నారు. ఈవ్యాధిని నిర్మూలించలేం కానీ అరికట్టవచ్చని, హెచ్ఐవీ వైరస్ సోకిన 10, 15 సంవత్సరాల తర్వాత ఎయిడ్స్‌గా రూపాంతరం చెందే వీలవుతుందని, హెచ్ఐవీ సోకిన వెంటనే శరీరంలోకి రోగ నిరోధకశక్తి తగ్గి క్రమేణా ఎయిడ్స్‌గా మారి ప్రాణ నష్టం జరుగుతుందని, ఈవ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉంటే నిర్మూలించవచ్చని తెలిపారు. ఈవ్యాధి లక్షణాలు తరచూ జ్వరం రావటం, నోటిపూత, చర్మ వ్యాధులు రావటం, నీరసంగా ఉండటం, నీళ్లవిరోచనాలు, ఆకలి తగ్గటం, అలసట, గ్రంధులవాపు, బరువుతగ్గటం లాంటివి ఎయిడ్స్ వ్యాధి లక్షణాలు అన్నారు. సురక్షితం కాని సంభోగంలో పాల్గొనటం, కలుషిత రక్త మార్పిడి, తల్లి నుంచి బిడ్డకు, కలిషిత నీరంజులను, బ్లేడ్స్ ఉపయోగించడం, బార్బర్ షాపుల్లో ఒకరికి ఉపయోగించిన బ్లేడ్లు మరోకరికి ఉపయోగించటం, సూదితో పచ్చబొట్లు వేయించుకోవటం వల్లకూడా ఈ వ్యాధి వచ్చే ప్రమాదం ఉందన్నారు. వైద్యరంగంలో వచ్చిన పరిశోధన ఫలితాల వల్ల అనేక రకాల మందులు అందుబాటులోకి వచ్చాయని, ఆరోగ్యమే మహాభాగ్యమని కావున ఈవ్యాధి సోకిన వారు క్రమం తప్పకుండా మందులు వాడుకుంటూ, జీవన శైలిని మార్చుకొని (మధుపానం, మధ్యపానం, గుట్కా, మాధక దవాఖానాలు) హుందాగా మానేసి పౌష్టిక ఆహారం తీసుకుంటూ ఉంటే జీవన ప్రామాణం పెరగటానికి అవకాశం ఎక్కువగా ఉన్నాయని సూచించారు. ప్రపంచంలో హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు ఎక్కువగా ఉన్న దేశాల్లో మన భారత దేశం రెండవ స్థానంలో ఉందన్నారు. భారత దేశంలో మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, మీజోరాం, బీహార్, వెస్ట్ బెంగాల్, గుజరాత్, ఢిల్లీ రాష్ట్రాల్లో ఈవ్యాధి గ్రస్తులు ఎక్కువగా ఉన్నారని, గణంకాలు తెలుపుతున్నాయన్నారు. భారతదేశంలో 1986లో మొదటిసారిగా ఈవ్యాధిని గుర్తించారన్నారు. మనల్ని మనం కాపాడుకుంటూ ఎదుటివారిని కూడా కాపాడు ఈవ్యాధి భారిన పడకుండా చూడాల్సిన సామాజిక బాధ్యత అందరి మీద ఉందని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.నిఖిత్ అందుమ్, వైస్ ప్రిన్సిపాల్ ఉరుణభాయ్, కో ఆర్డినేటర్ కెపి సదయ్య కుమార్, మురళి కృష్ణ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామకృష్ణ, జనార్దన్ తదితరులు పాల్గొనారు.